# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 28-05-2024**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2024-05-28 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2024-05-29 | 2024-05-30 | 2024-05-31 | 2024-06-01 | 2024-06-02 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 2.0 | 10.0 | 6.0 | 15.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 39.2 | 39.8 | 38.7 | 38.5 | 41.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 27.4 | 27.8 | 28.0 | 27.7 | 26.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 63 | 65 | 60 | 64 | 61 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 48 | 50 | 47 | 45 | 46 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6 | 6 | 6 | 6 | 6 |
| గాలి దిశ (డిగ్రీ) | 270 | 270 | 270 | 270 | 270 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 6 | 8 | 7 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 38-40 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 27-28 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. పండు ఈగ నివారణగా ఫిరమోన్ ఎరలను (లేక) ఐ.ఐ.హెచ్.ఆర్. ఎరలను ఎకరాకు 8-10 చొప్పున నేల నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

తేలికపాటి వర్ష సూచన మరియు అధిక వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున పక్వ దశకు వచ్చిన పండ్లు మరియు ఇతర కూరగాయల కోతలు చేపట్టాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • బోర్లు, బావులు క్రింద వరి ప్రధాన పొలంలో నాట్లు వేసడుతున్న రైతులు ప్రతి రెండు మీటర్ల ఊడ్పుకు 20 సెం.మి. చొప్పున కాలిబాటలు వదిలి నాట్లు నాటుకోవాలి. • సిఫారసు చేసిన ఎరువులు మూడవ వంతు నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు మొత్తాన్ని చివర దమ్ములో వేయాలి. • 30-35 రోజుల వయసు గల నారును కుదురు కు 2-3 మొక్కల చొప్పున పైపై నాట్లు వేయవలెను. • చదరపు మీటరుకు 33 మూలాలు ఉండేలా చూడాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
| --- | --- |
| వేరుశనగ | • వేసవి వేరుశనగ విత్తుకొనే రైతులు పంటలో రసం పీల్చు పురుగులు మరియు శిలీంద్రపు తెగుళ్ళు ఆశించకుండా విత్తన శుద్ధి తప్పకుండా చెయ్యాలి. ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్ @ 2 మి.లీ. + 4 మి.లీ. నీరు కిలో విత్తనానికి చొప్పున కలిపి అరగంట నీడలో ఆరబెట్టి, తరువాత విత్తనానికి టెబుకొనజోల్ 1 గ్రా. (లేదా) మాంకోజెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి చొప్పున విత్తుకోవాలి. |
| వరి | ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా.(లేక) రైనాక్సిపైర్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| చెఱకు | • ప్రస్తుతం చెరకు పంటలో పీక పురుగు ఆశించి నష్టపరిచేందుకు అనువుగా వుంది. నివారణగా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమబద్ధమైన నీటి తడులు ఇవ్వాలి. మొవ్వు చనిపోయిన మొక్కలనుండి మొవ్వును పీకి తగులబెట్టాలి. లార్వాల నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మీ.లీ. / లీ. నీటికి చొప్పున కలిపి పంటపై నాటిన 4, 6 మరియు 9 వారాలలో మొవ్వంతా బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
| --- | --- |
| మావిడి | • ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భిఊమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుత పరిస్థితులలో టమోట పంటలో సూది పురుగు ఆకు ముడుత కలుగజేయడమే కాక కాయల పై సూది మొన రంధ్రాలు చేసి నష్టాన్ని కలుగజేసే అవకాశం వుంది. దీని నివారణకు ఎకరాకు 8 లింగాకర్ష బుట్టలు పెట్టాలి. క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) ఎమమెక్టిన్ బెంజోయేట్ 0.3 గ్రా. (లేక) నొవల్యురాన్ 1 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |